## ఆటోడ్రైవర్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలి

### పర్యాటకులు ట్రైబల్ మ్యూజియంను సందర్శించేలా చూడాలి

### భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్


మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, ఏప్రిల్ 17 : పర్యాటకులు ట్రైబల్ మ్యూజియంను సందర్శించే ఆటోడ్రైవర్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ భద్రాద్రి రామయ్య దర్శనానికి వచ్చే భక్తులు, పర్యాటకులు తప్పకుండా పర్ణశాల, పాపికొండలు చూడటానికి వెళ్లేముందు గిరిజన సంస్కృతీ సంప్రదాయాలతో నెలకొల్పిన ట్రైబల్ మ్యూజియం సందర్శించేలా వారికి వివరించాలన్నారు. ఆటోడ్రైవర్లు దీనిని గురుతర బాధ్యతగా భావించి భక్తులు, పర్యాటకులకు దర్శనీయ స్థలాల్లో ట్రైబల్ మ్యూజియం కూడా చూపించి గిరిజన సంస్కృతిని చాటి చెప్పాలన్నారు. అనంతరం గిరిజన మ్యూజియం వాల్ పోస్టర్లు, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజు, ఏవో సున్నం రాంబాబు, ట్రాఫిక్ ఎస్సై మధు, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇన్‌చార్జి వీరాస్వామి, యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫామ్స్ సిద్ధం చేయాలి


టైలర్లతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 17: ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీవిద్యార్థుల యూనిఫామ్స్‌ను వచ్చే నెల 5వ తేదీ నాటికి సిద్ధం చేయాలని స్వయం సహాయక సంఘాల టైలర్లను అదనపు కలెక్టర్ విద్యాచందన ఆదేశించారు. మండలంలోని కేశవాపురం, నాగారంలో యూనిఫామ్స్ కుట్టే కేంద్రాలను ఆమె గురువారం సందర్శించారు. పిల్లల వ్యక్తిగత కొలతల ప్రకారంగానే కుట్టాలని అన్నారు. యూనిఫామ్స్‌కు ఎటువంటి పట్టీలు, డిజైన్లు ఉండకూడదని చెప్పారు. కొలతల రిజిస్టర్ పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ కో-ఆర్డినేటర్ సైదులు, ఎంఈవో శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య బోధించాలి : డీఈవో


కరకగూడెం జడ్పీ పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో

కరకగూడెం, ఏప్రిల్ 17: విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) వెంకటేశ్వరచారి ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆయన గురువారం భట్టుపల్లి, కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న పరీక్షల తీరును పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు గుర్తించాలని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ' మండల వనరుల కేంద్రాన్ని' సందర్శించి అక్కడ జరుగుతున్న నవోదయ పాఠశాల తాత్కాలిక మరమ్మతుల పనులను పరిశీలించారు. ఏఎంవో నాగరాజు శేకర్, ఎంఈవో గడ్డం మంజుల, భట్టుపల్లి జడ్పీ పాఠశాల హెచ్ఎం మోహన్‌బాబు, జయబాబు తదితరులు పాల్గొన్నారు.

## బయటపడ్డ కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు


ఎమ్మెల్యే లేకుండానే భోజనం చేస్తున్న రాష్ట్ర అటవీ అభివృద్ధి చైర్మన్ వీరయ్య

భద్రాచలం, ఏప్రిల్ 17: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా భద్రాచలంలో ఎంపీ కాలనీలోని ఓ లబ్ధిదారుని ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేసేందుకు రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య గురువారం హాజరైనప్పటికీ ఎమ్మెల్యే మాత్రం పాల్గొనకపోవడంతో కాంగ్రెస్ వర్గీయుల మధ్య విభేదాలు తలెత్తాయి. లబ్ధిదారుని ఇంట భోజనానికి వచ్చిన పొదెం వీరయ్యతో పాటు ఆయన వర్గం నాయకులు వచ్చినప్పటికీ స్థానికంగా ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ఆ కార్యక్రమానికి హాజరుకాకుండా తన కార్యకర్తలు, నాయకులతో క్యాంపు కార్యాలయంలో గడపడం పట్ల ఇటు పొదెం వర్గీయులు ఎమ్మెల్యే తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏదైమైనా పలు కార్యక్రమాలకు ఒకరు వెళితే ఒకరు హాజరుకాకపోవడం పట్ల వర్గవిబేధాలకు ఆజ్యం పోస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### కలెక్టర్ జితేష్ వి.పాటిల్


ఆళ్లపల్లి : మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్

ఆళ్లపల్లి, ఏప్రిల్ 17: రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. భూభారతి పోర్టల్ అమలులో భాగంగా ఆళ్ళపల్లి మండలంలో రైతు వేదికలో భూభారతి చట్టం-2025 ప్రజలకు అవగాహన కల్పించారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని పలువురు కలెక్టర్‌కు వినతపత్రాలు అందజేశారు. మార్గమధ్యలో మండల కేంద్రానికి చెందిన ఓ రైతు మునగ చేనును పరిశీలించారు. కొత్తగూడెం ఆర్డీవో మధు, అధికారులు పాల్గొన్నారు.

### భూ భారతిపై రైతులకు అవగాహన

గుండాల, ఏప్రిల్ 17: రైతుల సౌలభ్యం కోసం ప్రభుత్వం భూభారతి నూతన చట్టం తీసుకొచ్చిందని, ప్రతి ఒక్కరూ ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం మండలంలోని రైతువేదిక వద్ద భూభారతి చట్టం-2025పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రజలు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాలు కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్ హిమాన్యుయల్, ఎంపీడీవో సత్యనారాయణ ఏవో వెంకటేశ్వరరావు, ఏఈవో లెనిన్ బాలరాజు, వివిధశాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


లక్ష్మీదేవిపల్లి: సీమంతం చేస్తున్న డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా

టేకులపల్లి, ఏప్రిల్ 17: పోషక విలువ లున్న ఆహారాన్ని గర్భిణులు, బాలింతలు భుజించినట్లయితే వారితోపాటు వారి పిల్లల ఆరోగ్యం అన్ని రకాలుగా బాగుంటుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని ప్రెగళ్లపాడు పంచాయతీ రైతు వేదికలో గురువారం ఐసీడీఎస్ టేకులపల్లి ప్రాజెక్ట్ ఆఫీసర్ కెఎం.తార నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా పాల్గొన్నారు. గర్భిణులకు సీమంతం, చిన్న పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సిబ్బంది సూచనలకు అనుగుణంగా పోషకాహారం తీసుకుంటే రక్తహీనత తదితర సమస్యలకు దూరంగా ఉండవచ్చని అన్నారు. ఎంపీడీవో రవీందర్ రావు, ఎంపీవో గణేష్ గాంధీ, ఎస్సై రాజేందర్ పాల్గొన్నారు.

ఇల్లెందు, ఏప్రిల్ 17: పోషణ పక్షోత్సవంలో భాగంగా స్థానిక 13వ వార్డులోని ఆర్ అండ్ ఆర్ కాలనీ కమిటీ హాల్‌లో గర్భిణులకు సీమంతం కార్యక్రమాన్ని గురువారం ఇల్లెందు సీడీపీవో అరుణకుమారి నిర్వహించారు. పోషకాహారం తయారీపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 17: స్థానిక అశోక్ నగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం పోషణ పక్షోత్సవాన్ని డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా నిర్వహించారు. తల్లులకు వెయ్యి రోజుల పోషకాహారం ప్రాధాన్యం తదితరాంశాలను వివరించారు. సీడీపీవో లక్ష్మీప్రసన్న, కౌన్సిలర్ కల్యాణి, సూపర్‌వైజర్ రమాదేవి, మెడికల్ ఆఫీసర్ నూరీ, పాఠశాల హెచ్ఎం శ్రీలత, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఏఎన్ఎం జ్యోతి పాల్గొన్నారు.

అశ్వారావుపేట, ఏప్రిల్ 17: మండలంలోని ఐసీడీఎస్ వినాయకపురం, జమ్మిగూడెం సెక్టార్లలో గురువారం పోషణ పక్షోత్సవాన్ని సూపర్‌వైజర్లు పద్మావతి, వరలక్ష్మి, పోషణ్ అభియాన్ కో-ఆర్డినేటర్ శ్రీకాంత్ గురువారం నిర్వహించారు. గర్భిణులకు సీమంతం చేశారు. చిరుధాన్యాలు, ఆకు కూరలతో కూడిన పోషకాహారం ప్రాధాన్యాన్ని వివరించారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన


పాల్వంచ: అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పాల్వంచ, ఏప్రిల్ 17: జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం కేటీపీఎస్ 5,6 దశల్లో ఫైర్ డెమోను ఫైర్ అండ్ సేఫ్టీ విభాగం సిబ్బంది నిర్వహించారు. అగ్ని ప్రమాదాల నివారణపై కార్మికులకు, ఇంజినీర్లకు అవగాహన కల్పించారు.

ఇల్లెందు, ఏప్రిల్ 17: అగ్ని ప్రమాదాల నివారణపై ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందికి అగ్నిమాపక శాఖ సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. ఇల్లెందు అగ్నిమాపక శాఖ అధికారి ఎం.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం, ఏప్రిల్ 17: భద్రాచలం పట్టణంలోని ఆయుష్ నర్సింగ్ హోం ఆసుపత్రి ఆవరణలో నర్సింగ్ విద్యార్థినులకు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బంది అవగాహన కల్పించారు. అగ్నిమాపకశాఖ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి చర్యలు చేపట్టాలి.. ఎలా వ్యవహరించాలో మాక్‌డ్రిల్ చేసి చూపించారు.

## నైపుణ్య శిక్షణతో ఆత్మ విశ్వాసం

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 17: నైపుణ్య శిక్షణతో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, ఉద్యోగ-ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడం తేలికవుతుందని లక్ష్మిదేవిపల్లి(ఎస్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ అన్నారు. డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు రోజుకు మూడు గంటల చొప్పున నెల రోజుల పాటు 'యూ నెక్ట్స్' పేరుతో నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని 'ఇన్ఫోసిస్-ఉన్నతి' సంస్థ నిర్వహించింది. గురువారంతో ఈ శిక్షణ ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో నైపుణ్య అభివృద్ధవుతుందని, ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, ఉద్యోగ-ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడం తేలిక అవుతుందని వివరించారు. ట్రైనర్ అభిషిక్త్, ప్లేస్‌మెంట్స్ కో-ఆర్డినేటర్ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులతో జీఎం సమీక్ష

కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 17: సింగరేణివ్యాప్తంగా 11 ఏరియాల్లోని పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సీఎండీ సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో, కొత్తగూడెం రీజియన్‌లోని కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాలతో పాటు కార్పొరేట్ పర్సనల్ విభాగం అధికారులతో జీఎం (పర్సనల్) కవితానాయుడు గురువారం హెడ్డాఫీస్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, కోర్టు కేసులు, ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు, కారుణ్య నియామకాలు, సీఎంపీఎఫ్, పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సీపీఆర్ఎంఎస్, మెడికల్ కార్డులు, క్వార్టర్ల వివరాలు తదితరాంశాలపై సమీక్షించారు. ఏజీఎం (పర్సనల్) రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులకు ఉరితాళ్లు

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 17: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు.. కార్మికుల హక్కులకు ఉరితాళ్లు వంటివని కార్మిక నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్త చేశారు. వీటి అమలుకు వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని చెప్పారు. ఈ సమ్మె సన్నాహక సమావేశం గురువారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏ జలీల్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యం, ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, హెచ్ఎంఎస్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్‌రెడ్డి మాట్లాడారు. కార్మికుల హక్కులను హరిస్తున్న లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా జరిగే సమ్మెను కార్మికులంతా జయప్రదం చేయాలని కోరారు. నాయకులు బ్రహ్మాచారి, కంచర్ల జమలయ్య, నాగభూషణం, మధుసూదన్ రెడ్డి, సారంగపాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఎదుట మహిళల ఆందోళన

చుంచుపల్లి, ఏప్రిల్ 17: మైక్రో ఫైనాన్స్ నిర్వాహకుల ఆగడాల నుంచి తమను కాపాడాలని కోరుతూ చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట మహిళలు గురువారం ఆందోళనకు దిగారు. మైక్రో ఫైనాన్సర్ల వేధింపులపై ఎస్సై రవికుమార్‌కు ఫిర్యాదు చేశారు.

## జీసీసీ నుంచే రేషన్‌కు వినతి

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 17: గిరిజన సహకార సంస్థ(జీసీసీ) నుంచే రేషన్ బియ్యం ఇవ్వాలని కోరుతూ మండలంలోని చల్లసముద్రం గ్రామస్తులు గురువారం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. మాజీ సర్పంచ్ కల్తి సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## 'భూ భారతి'పై 22న అవగాహన

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 17: భూ భారతి పోర్టల్‌పై ఈ నెల 22న స్థానిక రైతు వేదికలో అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ... ఈ సమావేశంలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పాల్గొంటారని చెప్పారు. రైతులంతా సకాలంలో హాజరుకావాలని కోరారు.

## పుస్తకాలు, క్రీడాసామగ్రి అందజేత

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 17: మండలంలోని కిన్నెరసాని గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థులకు గురువారం పుస్తకాలను, క్రీడాసామగ్రిని కేటీపీఎస్ ఏడీఈ తోకల రాందాస్ అందజేశారు. వీటిని ఆయన తన సొంత డబ్బుతో సమకూర్చారు. స్థానిక ప్రముఖుడు కనగాల అనంతరాములు, ప్రిన్సిపాల్స్ రమేష్, శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ములకలపల్లి, ఏప్రిల్ 17: భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను జిల్లా ఉపాధ్యక్షుడు రాంచరణ్ గురువారం ములకలపల్లి హైస్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ నెల 25, 26, 27 తేదీల్లో ఖమ్మంలో జరిగే మహాసభలను విద్యార్థులంతా జయప్రదం చేయాలని కోరారు. నాయకుడు పెరుమాళ్ల పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాను అడ్డుకోవాలని వినతి

ఇల్లెందు, ఏప్రిల్ 17: ఇల్లెందులోని రజక జనసేన సొసైటీ స్థలాన్ని(దోబీ ఘాట్) కబ్జా నుంచి కాపాడాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌కు రజకులు గురువారం వినతిపత్రం ఇచ్చారు. దుంపటి కృష్ణ, బస్వరాజు సత్యనారాయణ, శ్రీనివాస్, ఎల్లయ్య, రాంచందర్, రమేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్లు పరిశీలన

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 17: మండలంలోని వినాయకపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరధిలోని గిరిజన గ్రామాల్లో ప్రధాన లైన్లను ఏడీఏ వెంకటరత్నం గురువారం పరిశీలించారు. విద్యుత్ సమస్యలను గ్రామస్తుల నుంచి తెలుసుకున్నారు. ఏఈ సంతోష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 17: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీబీజీకేఎస్ నాయకుడు రాసూరి శంకర్ కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు గురువారం పరామర్శించారు. వనమా రాఘవేందర్‌రావు, అన్వర్‌పాషా, బండారి రుక్మాంగధర్, వేణు, శ్రీధర్, నగేష్ పాల్గొన్నారు.

## ఉద్యోగావకాశాలే లక్ష్యంగా 'సింగరేణి'లో బోధన

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 17: విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా సింగరేణిలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యాబోధన అందిస్తున్నట్లు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ చెప్పారు. ఆయన గురువారం సింగరేణి స్కూల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోల్ బెల్ట్ అన్ని ఏరియాల్లో కలిపి తొమ్మిది పాఠశాలలు, మూడు కళాశాలలు ఉన్నాయని అన్నారు. తమ పాఠశాలలు/కళాశాలల్లో హాస్టల్, స్పోర్ట్స్, ఎన్‌సీసీ ఉన్నాయని చెప్పారు. తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నామన్నారు. అర్హులైన విద్యార్థులు తమ విద్యాసంస్థల్లో చేరాలని కోరారు.

## దాడి కేసులో ముగ్గురు అరెస్ట్

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 17: మహిళపై దాడి చేసి గాయపరిచిన కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై నాగుల్‌మీరా తెలిపిన వివరాలు.. భూమి పంచాయతీ విషయంలో మండలంలోని కొమరారం పంచాయతీ లక్ష్మీనారాయణ తండాకు చెందిన బోడ నీలపై ఈ నెల 13న అదే గ్రామానికి చెందిన దంపతులు బోడ హచ్య-బోడి, వారి కుమారుడు జగదీష్ కలిసి గొడ్డలి, కర్రలతో దాడి చేసి గాయపరిచారు. బాధితురాలి ఫిర్యాదుతో హచ్య, బోడి, జగదీష్‌ను కొమరారంలోని అల్లూరి సెంటర్‌లో పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. భద్రాచలం కోర్టులో వారిని హాజరుపరిచారు.

## 108 వాహనంలో ప్రసవం

అశ్వారావుపేట, ఏప్రిల్ 17: 108 వాహనంలో గర్భిణి ప్రసవించింది. మండలంలోని దురదపాడు గ్రామస్తురాలు కుర్సం కనకదుర్గకు బుధవారం అర్ధరాత్రి పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. ఆమెను ప్రసవం కోసం ఆశ వర్కర్ సుభానీ 108 వాహనంలో అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నారు. మార్గమధ్యలోగల సున్నంబట్టి గ్రామ సమీపంలో అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో కనకదుర్గ ప్రసవించింది. ఆమెకు వాహనం పైలెట్ హరికృష్ణ, ఈఎంటీ దీప్తి ప్రాథమిక వైద్య సేవలు అందించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు.

## దుప్పి మాంసం స్వాధీనం

దమ్మపేట, ఏప్రిల్ 17: దుప్పి మాంసాన్ని అటవీ అధికారులు స్వాధీనపర్చుకున్నారు. మండలంలోని చెన్నువారిగూడెం సమీపంలోగల తోటలో దుప్పి మాంసం కూరతో కొందరు విందు చేసుకుంటున్నారన్న సమాచారంతో అక్కడకు అటవీ అధికారులు, సిబ్బంది వెళ్లారు. వీరిని చూడగానే అక్కడున్న వారు పరారయ్యారు. ఆ ప్రదేశం నుంచి దుప్పి చర్మాన్ని, దుప్పి మాంసాన్ని అధికారులు స్వాధీనపర్చుకున్నారు. కేసును ఫారెస్ట్ రేంజర్ కమలాకరాచారి దర్యాప్తు చేస్తున్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, ఏప్రిల్ 17: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో ఘటనపై విచారణ


విచారిస్తున్న ఐటీడీఏ డీడీ మణెమ్మ

దుమ్ముగూడెం, ఏప్రిల్ 17: మండలంలోని రామచంద్రునిపేట ఆశ్రమ బాలికల పాఠశాలలో హెచ్ఎం విద్యార్థిని నాగజ్యోతిని కులంపేరుతో ఇబ్బందులకు గురిచేసిన ఘటనపై గురువారం భద్రాచలం ఐటీడీఏ డీడీ మణెమ్మ విచారణ చేపట్టారు. విద్యార్థిని నివాసానికి వెళ్లి ఆశ్రమ పాఠశాలలో తన పట్ల జరిగిన అవమానానికి సంబంధించి పూర్తి వివరాలు సేకరించారు. కులాల పేరుతో పాఠశాలలో చదివే విద్యార్థినులను హెచ్ఎం ఇబ్బందులకు గురిచేయడం తగదని, అతనిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థినితో పాటు తల్లిదండ్రులు, గిరిజన సంఘాలు వారికి విన్నవించారు. ఈ మేరకు పూర్తి స్థాయి విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని వారు తెలిపారు.

## డిప్యూటీ డీఎంహెచ్‌వో సందర్శన


రికార్డులు తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

చర్ల, ఏప్రిల్ 17: డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చేతన్ గురువారం చర్ల (కొయ్యూరు)ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రోజూవారి రోగుల వివరాలు నమోదు రిజిష్టర్, ఐపీ వార్డు, ల్యాబ్‌లోని రికార్డులను పరిశీలించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ హారిక, నర్సింగ్ ఆఫీసర్ సరస్వతి, ల్యాబ్ టెక్నీషియన్ గోపి, ఫార్మసిస్టు నర్సింహారావు ఉన్నారు.

## ఘనంగా 'బార్' నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

మణుగూరు టౌన్, ఏప్రిల్ 17: మణుగూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. మణుగూరు జడ్జి కంబపు సూరిరెడ్డి, భద్రాచలం జడ్జి శివ నాయక్, కొత్తగూడెం బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ పాల్గొని నూతన అధ్యక్షుడు బద్దం శ్రీనివాసరెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌కేటీ పిచ్చేశ్వరరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, కృష్ణార్జున్‌రావులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చర్ల, ఏప్రిల్ 17: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం అనేక మంది ఇతర గ్రామాలవారు వస్తున్నారని, వారంతా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. చర్లలో మండల బీఆర్ఎస్ నాయకులు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందించారు. కార్యక్రమంలో దొడ్డి తాతారావు, ఎస్డీ అజీజ్, సోయం రాజారావు, గీద కోదండరామయ్య, పోలిన రామచంద్రరావు, సీతాపతిరాజు, దినసరపు భాస్కర్‌రెడ్డి, సూర్యనారాయణరాజు, గొర్ల రాజబాబు, పంజా రాజు, బుల్లెబ్బాయి, తెల్లం లక్ష్మీనారాయణ నాయకులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

మణుగూరు టౌన్, ఏప్రిల్ 17: నియోజకవర్గంలోని కట్టుమల్లారం గ్రామంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల అదనపు గదులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. అనంతరం గదులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో మంచి ఉద్యోగాలు సాధించి మీ కుటుంబాలకు, దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, నాగజ్యోతి, మధుకర్, ప్రసాద్‌రావు, వెంకటేశ్వర్లు, పిరినకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రాజేష్‌కు ప్రథమస్థానం

మణుగూరు టౌన్, ఏప్రిల్ 17: బీటీపీఎస్ మణుగూరు ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను ఖమ్మం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీటీసీఎస్ మణుగూరులో పీఏగా విదులు నిర్వహిస్తున్న రాజేశ్ 74 కేజీల కేటగిరిలో 110 కేజీల బెంచ్ ప్రెస్ విభాగంలో ప్రథమ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా సీఈ బిచ్చన్న ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీ కల్తి నరసింహారావు, డీఈ టెక్ సత్యనారాయణ, ఏడీఈ మూర్తి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా నివారణకు ఐటీసీ సహకారం

బూర్గంపహాడ్, ఏప్రిల్ 17: పుట్టుకతో వచ్చే తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా జిల్లాలో అధికంగా ఉండడంతో బాధితులను తమవంతుగా ఆదుకునేందుకు సారపాక ఐటీసీ పీఎస్‌పీడీ సహకారం అందించింది. గురువారం భద్రాచలంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రానికి ఐటీసీ యూనిట్‌హెడ్ శైలేంద్రసింగ్ హెచ్ఆర్ హెడ్ శ్యాంకిరణ్, అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావుతో కలిసి రూ.5లక్షల విలువైన 1800 వ్యాధి నిర్ధారణ పరీక్షా కిట్లను రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వై.సూర్యనారాయణ, రాజారెడ్డి, వి.కామేశ్వరరావు, గోళ్ల భూపతిరావు, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ పాల్గొన్నారు.

## మండలంలో బడిబాట ప్రారంభం

పర్ణశాల, ఏప్రిల్ 17: దుమ్ముగూడెం మండలం ఎంఈవో సమ్మయ్య, కాంప్లెక్స్ హెచ్ఎంలు శ్రీనివాసరావు, ఏవీ రామారావు, నర్సింహారావు, ఏజే ప్రభాకర్‌బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్ణశాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు ఎంపీయూపీఎస్ చిన్నబండిరేవు, చిన్ననల్లబెల్లి విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ దమ్ముగూడెం ఎంపీయూపీఎస్ మహదేవపురం విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ నర్సాపురం పాఠశాలకు బండారిగూడెం, సీతారాంపురం, నడికుడి, రామారావుపేట, ఏహెచ్ఎస్ కొత్తపల్లికి మారాయిగూడెం విద్యార్థులు వెళ్లి పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, ప్రేంసాగర్, నాగేశ్వరరావు, నిశ్చల్ కుమార్, హనుమంతరావు, సుజాత, అనురాధ పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి నివారించాలి

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 17: గొత్తికోయలు నివసించే ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి నివారించాలని సంబంధిత అధికారులను డీపీవో చంద్రమౌళి ఆదేశించారు. మండలంలోని నాగారం, బంద్రుగొండ, దంతెలబోర పంచాయతీల్లో గొత్తికోయలు నివాసముంటున్న కోయగట్టు, ఎర్రబోరు గ్రామాలను గురువారం సందర్శించారు. చేతి పంపులను, సోలార్ ద్వారా పనిచేస్తున్న మోటర్లను పరిశీలించారు. బోర్లకు మరమ్మత్తులు చేయించాలని, నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఎంపీవో నారాయణ, మిషన్ భగీరథ ఏఈ మహేశ్వరి, కార్యదర్శులు ప్రవీణ్, నారాయణ, దుర్గారావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి..

దుమ్ముగూడెం, ఏప్రిల్ 17: చదివితే ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి.. వేసుకుంటే ప్రభుత్వ యూనిఫాంనే వేసుకోవాలని అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రత్నకుమారి అన్నారు. గురువారం నర్సాపురం ప్రభుత్వ పాఠశాలలో ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావుతో కలిసి మాట్లాడారు. విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్స్ చుక్కా శ్రీనివాసరావు, రమణ, బొర్రయ్య, బండారుగూడెం, సీతారాంపురం, నడికుడి, నర్సాపురం, కె.దంతెనం, మారేడుబాక పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**CHANGE OF NAME**

★I, KESABOYIMA KOTESWARA RAO, (OLD NAME) S/O. KESABOYIMA SARAVAIAH, R/O. H.NO.22-3-148/1/1, SHIVA NAGAR, PALONCHA, BHADRADRI KOTHAGUDEM-507115, TELANGANA. Changed My name as **KESABOINA KOTESWARA RAO**(New Name). S/O. KESABOINA SARAVAIAH.
KMM

**CHANGE OF NAME**

★**For Gazette Notification: I, NOMULA** DURGESWAR, S/o. Late Nomula Srinivas, 23 years, R/o. 5-15-60, Cooli Line, Bhadradri Kothagudem (D)-507 101. Shall hence forth be known my/our Surname & Name is YENUMULA DURGESWAR, S/o. Late Yenumula Srinivas.
**NT-331090**

**టెలికాలర్స్ కావలెను**


★ప్రముఖ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు మంచి వాక్ చాతుర్యం కలిగిన మహిళ టెలికాలర్ కావలెను. జీతం :10,000/- నుండి 20,000/- వరకు ఇవ్వబడును. సంప్ర|| **8297529999**
KMM

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073



నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616